క్లుప్తంగా

ఘనంగా విషూ (కేరళ ఉగాది) పూజలు

మదనపల్లె సిటీ: స్థానిక అయ్యప్పనగర్‌లోని అయ్యప్పస్వామి ఆలయంలో సోమవారం విషూ(కేరళ ఉగాది) పూజలు నిర్వహించారు. స్వామికి ప్రత్యేక అలంకరణ చేశారు. సంప్రదాయబద్ధంగా స్వామికి, పరివార దేవతలకు వస్త్రాలు సమర్పించారు. భక్తులకు స్వామిని దర్శించుకున్నారు. ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు అన్నప్రసాద వితరణ చేశారు.

వృద్ధులకు అన్నదానం

పెద్దతిప్పసముద్రం: మండలంలోని తుమ్మరకుంటకు చెందిన యంగ్ ఇండియా సేవా ఫౌండేషన్ సభ్యులు సేవా కార్యక్రమాలను విస్తృతం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఫౌండేషన్ సభ్యులైన లక్ష్మణ్ స్నేహితుడు కిరణ్‌కుమార్, దీపిక దంపతుల కుమార్తె సాహితి పుట్టిన రోజు సందర్భంగా సోమవారం మిషన్ ఇండియా ఆశ్రమంలోని వృద్ధులు, దివ్యాంగులకు స్వీట్లు పంచారు. అలాగే అన్నదాన కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షుడు రాజశేఖర్, లక్ష్మణ్ శ్రావణి, మధుసూదన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయురాలి మృతికి నివాళి



నివాళి అర్పిస్తున్న ఎమ్మెల్యే

కలకడ: కలకడ మండలం బాలయ్యగారిపల్లె పంచాయతీ యర్రయ్యగారిపల్లెకు చెందిన ఉపాధ్యాయుడు వై.వెంకట్రమణ భార్య ఉపాధ్యాయురాలు శారద (40) ఆదివారం మృతి చెందిన విషయం తెలిసిందే. ఉపాధ్యాయురాలు శారద అంత్యక్రియలు సోమవారం యర్రయ్యగారిపల్లెతో నిర్వహించారు. పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిషోర్‌కుమార్‌రెడ్డి హాజరై శారద మృత దేహానికి నివాళి అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. భర్త వెంకట్రమణ, కుమార్తె కీర్తి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. వారికి మెరుగైన చికిత్స అందించాలని సూచించారు.

మల్లయ్యకొండకు గోదానం

తంబళ్లపల్లె: తంబళ్లపల్లె సమీపంలోని మల్లయ్యకొండపై వెలసిన శ్రీభ్రమరాంభ సమేత మల్లికార్జునస్వామి దేవస్థానానికి దాత గోవులను దానం చేశారు. మండలంలోని గోపిదిన్నె పంచాయతీ చెరువుముందరపల్లెకు చెందిన దేరంగుల చంద్ర,భారతి దంపతులు సోమవారం కుటుంబ సమేతంగా మల్లయ్యకొండను సందర్శించారు. స్వామికి పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం దేశవాళీ ఆవు, దూడలకు పూజలు చేసి గోదానంగా ఈఓ మునిరాజకు అప్పగించారు. వాటికి మేత కొనుగోలుకు రూ. 5వేలును విరాళంగా అందజేశారు.

ఉపాధ్యాయులకు సన్మానం

మదనపల్లె సిటీ: స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో సోమవారం ఉపాధ్యాయులకు బ్రిడ్జి ఇండియా సొసైటీ సభ్యులు సన్మానం చేశారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే షాజహాన్‌బాషా హాజరయ్యారు. అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. జూన్‌లో పదవీ విరమణ చేయనున్న ఉపాధ్యాయులు ఎం.క్రిష్ణయ్య, పుణ్యవతి, సాగరాబి, అన్వర్‌బాషా, పద్మావతిలను శాలువ కప్పి సన్మానించారు.

ఉత్సవ విగ్రహాలకు పూజలు

పెద్దతిప్పసముద్రం: స్థానిక శివాలయంలో సోమవారం దాతలు అందజేసిన రూ.1.55 లక్షల విలువ చేసే ఉత్సవ విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితులు విగ్రహాలకు సంప్రోక్షణ, కళాకార్షక హోమం, పంచామృతాభిషేకం, పూర్ణాహుతి నిర్వహించి భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పీటీఎంకు చెందిన సనగరం శివరామ శర్మ, లలితమ్మ జ్ఞాపకార్థం వృత్తి రీత్యా గుంటూరులో స్థిరపడిన వారి కుమారుడు సనగరం బాలసుబ్రమణ్యం, శారదాదేవి దంపతులు శ్రీ లక్ష్మి నరసింహ స్వామి ఉత్సవ విగ్రహాలను వితరణగా అందజేసారని సనగరం పట్టాభిరామయ్య తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ములకలచెరువు: మండల కేంద్రంలో సోమవారం రాత్రి రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి చెందాడు. పోలీసుల కథనం మేరకు వివరాలిలా.. స్థానిక రైల్వే గేటు వద్ద మదనపల్లె నుంచి కదిరి వైపు వెళ్తున్న ఆటోను కదిరి నుంచి మదనపల్లె వైపు వస్తున్న టాటాఏస్ వాహనం ఢీకొంది. ప్రమాదంలో సత్యసాయి జిల్లా ముదిగుబ్బకు చెందిన కుళ్లాయప్ప(60)అక్కడికక్కడే మృతి చెందాడు. నారాయణ స్వామి గాయపడ్డాడు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

బాధిత రైతులకు పరిహారం

పీలేరురూరల్ : ఏనుగుల దాడిలో పంట నష్టపోయిన బాధిత రైతులకు ఎమ్మెల్యే నల్లారి కిషోర్‌కుమార్‌రెడ్డి చేతుల మీదుగా పరిహారం పంపిణీ చేశారు. సోమవారం ఎమ్మెల్యే నివాసం వద్ద చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత సంవత్సరం అక్టోబర్ 15 నుంచి 17వ తేదీ వరకు పీలేరు మండలం కాకులారంపల్లె, అగ్రహారం పంచాయతీల్లో ఏనుగులు పంటలపై దాడి చేశాయి. అప్పట్లో నష్టపోయిన 11 మంది రైతులకు పరిహారం కోసం ప్రభుత్వానికి అటవీ అధికారులు ప్రతిపాదనలు పంపారు. దీంతో 11 మంది రైతులకు రూ. 1,16,000 మంజూరైంది. పరిహారం చెక్కును బాధితులకు పంపిణీ చేశారు.

సమాజ దార్శనికుడు అంబేడ్కర్

- అంబేడ్కర్ ఆశయాలు భవిష్యత్ తరాలకు స్ఫూర్తి
- రాజ్యాంగ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత
- ఘనంగా జయంతి వేడుకలు



అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నిసార్‌అహ్మద్, దేశాయ్‌తిప్పారెడ్డి, బి.నరేష్‌కుమార్‌రెడ్డి, మనూజారెడ్డి తదితరులు



మదనపల్లెలో బహుజన యువసేన ఆధ్వర్యంలో అన్నదానం చేస్తున్న ఆ పార్టీ నాయకులు

మదనపల్లె : సమాజంలోని అసమానతలు రూపుమాపి, అట్టడుగువర్గాల అభ్యున్నతికి పాటుపడిన దార్శనికుడు డాక్టర్.బి.ఆర్.అంబేడ్కర్ అని వైఎస్సార్ సీపీ సమన్వయకర్త నిసార్‌అహ్మద్, మాజీ ఎమ్మెల్యే డాక్టర్.దేశాయ్‌తిప్పారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బి.నరేష్‌కుమార్‌రెడ్డి, చైర్‌పర్సన్ మనూజారెడ్డి అన్నారు. అంబేడ్కర్ జయంతి సందర్భంగా సోమవారం పట్టణంలో పలుచోట్ల ఘనంగా వేడుకలు నిర్వహించారు. జై భీమ్ నినాదాలతో ఎక్కడ చూసినా పండుగ వాతావరణం కనిపించింది. పట్టణంలోని గొల్లపల్లె రింగ్‌రోడ్డులో 6వవార్డు వైఎస్సార్ సీపీ కౌన్సిలర్ ప్రసాద్‌బాబు ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతి వేడుకల్లో వైఎస్సార్ సీపీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సాంఘిక దురాచారాలను రూపుమాపిన మహోన్నతమైన వ్యక్తి అంబేడ్కర్ అని కొనియాడారు. అంబేడ్కర్ ఆలోచనలకు అనుగుణంగా మాజీ ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో పాలన అందించారన్నారు. అంబేడ్కర్ ఆశయాలు భవిష్యత్ తరాలకు స్ఫూర్తిదాయకమన్నారు. రాజ్యాంగ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జింకావెంకటాచలపతి, వైఎస్సార్ సీపీ జిల్లా మహిళా అధ్యక్షురాలు షమీమ్‌అస్లాం, కౌన్సిలర్లు రజని, పాల్ చంద్రశేఖర్, మహిళా రాష్ట్ర కార్యదర్శి బీరంగి రేవతి, నీరుగట్టుమేరీ, కోటూరి ఈశ్వర్, జన్నే రాజేంద్రనాయుడు, పోతబోలు నాగరాజ, గణేష్, ముజీబుద్దీన్, ఆంజనేయులు, ఆర్టీఏ నూర్, చిప్పిలి జగన్నాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

- మున్సిపల్ కార్యాలయంలో చైర్‌పర్సన్ మనూజారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ఎమ్మెల్యే షాజహాన్‌బాషా ముఖ్యఅతిథిగా హాజరై అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో కమిషనర్ ప్రమీల తదితరులు పాల్గొన్నారు.
- అంబేడ్కర్ జయంతి సందర్భంగా బెంగళూరు రోడ్డులోని న్యూ అంబేడ్కర్ సర్కిల్‌లో బీజేపీ మదనపల్లె-1 పట్టణకమిటీ ఆధ్వర్యంలో విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జగదీష్, భగవాన్, బాలజ్యోతి, జర్మన్‌రాజు తదితరులు పాల్గొన్నారు.
- భారతీయ అంబేడ్కర్ సేన(బాస్) వ్యవస్థాపకులు పీటీఎం.శివప్రసాద్ ఆధ్వర్యంలో మిషన్ కాంపౌండ్ నుంచి కాలనీగేట్ వరకు అంబేడ్కర్ 134వ జయంతి వేడుకల సందర్భంగా బోధిసత్వ అంబేడ్కర్ శోభాయాత్ర ఘనంగా నిర్వహించారు.
- బహుజన యువసేన(బీవైఎస్) ఆధ్వర్యంలో ఆర్టీసీ బస్టాండ్ సర్కిల్‌లో అంబేడ్కర్ జయంతి సందర్భంగా అధ్యక్షుడు పునీత్ ఆధ్వర్యంలో పేదలకు అన్నదానం నిర్వహించారు.
- సీపీఐ, కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో బెంగళూరు బస్టాండ్ వద్ద జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అంబేడ్కర్ చిత్రపటానికి సీపీఐ జిల్లా ప్రధాన కార్యదర్శి పీఎల్.నరసింహులు, కాంగ్రెస్‌పార్టీ రెడ్డిసాహెబ్‌లు పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గసభ్యులు టి.కృష్ణప్ప, సాంబశివ, నియోజకవర్గ కార్యదర్శి కే.మురళి పాల్గొన్నారు. - -- సీపీఎం జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు పట్టణంలోని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బహుజనసేన ఆధ్వర్యంలో స్థానిక దిగువ కమ్మపల్లె, గొల్లపల్లెలో జయంతి ఉత్సవాలు నిర్వహించారు.
- స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ సేగు రెడ్డెప్పరెడ్డి ఆధ్వర్యంలో అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పోర్డ్ కార్యాలయంలో డైరెక్టర్ లలితమ్మ అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.
- మాలమహానాడు ఆధ్వర్యంలో అంబేడ్కర్ సర్కిల్‌లో విగ్రహానికి జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ యమలా సుదర్శనం ఆధ్వర్యంలో జరిగిన జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే షాజహాన్‌బాషా పాల్గొన్నారు. విశ్వహిందూపరిషత్ ఆధ్వర్యంలో బెంగళూరు రోడ్డులోని అంబేడ్కర్ విగ్రహానికి జిల్లా అధ్యక్షులు గట్టి రామ్మోహన్, కార్యదర్శి సోంపల్లె సురేష్‌బాబు, జిల్లా సహ కార్యదర్శులు వెంకటరమణారెడ్డి, నాగప్రసాద్‌నాయుడు, కోశాధికారి పి.సుధాకరబాబు తదితరులు పూలమాల వేసి నివాళులు అర్పించారు.

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి

పీలేరు : బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేడ్కర్ అని పలువురు వక్తలు అన్నారు. సోమవారం అంబేడ్కర్ జయంతిని పీలేరులో వివిధ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక పంచాయతీ మిట్టన ఉన్న అంబేడ్కర్ విగ్రహానికి పూల మాలలతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశానికి ఉన్నతమైన రాజ్యాంగాన్ని ప్రసాదించారని కొనియాడారు. అంబేడ్కర్‌ను యువత ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు గండికోట వెంకటేష్, పాలకుంట శ్రీనివాసులు, ధరణికుమార్, జయరామంద్రయ్య, సుధాకర్‌బాబు, నరసింహులు, బలరాం, టి.ఎల్. వెంకటేష్, సదాశివకుమార్, రాజేశ్వరి, గుర్రం నారాయణ తదితరులు పాల్గొన్నారు.

కలికిరిలో..

కలికిరి: పట్టణ పరిధిలోని క్రాస్ రోడ్డు, ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద, తహసీల్దారు కార్యాలయం వద్ద పలువురు దళిత సంఘాల నేతలు అంబేడ్కర్ జయంతి కార్యక్రమాలు నిర్వహించారు. గాంధీ కూడలిలో మాలమహానాడు అధికారప్రతినిధి ఎస్టీడి హరి ఆధ్వర్యంలో అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేశారు. ప్రజా సంఘాల నేతలు అంబేడ్కర్ చిత్రపటాన్ని ఊరేగించారు. కార్యక్రమాలలో మాలమహానాడు మండలాధ్యక్షుడు భానుప్రకాష్, మహేశ్వర జంగం సేవా సంఘం అధ్యక్షుడు మల్లికార్జున, సహదేవ, రామక్రిష్ణ, గిరి, సహదేవ, శ్రీనివాసులు, గంగాధర, జగన్నాథకుమార్, సందీప్, శేఖర, అర్జున, అక్బర్, గోపమ్మ, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

గుర్రంకొండలో..

గుర్రంకొండ: మండలంలోని పలు గ్రామాల్లో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం, దళితవాడ, అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అలాగే కేక్ కట్‌చేశారు. పెద్ద ఎత్తున బాణాసంచాపేల్చి సంబరాలు జరుపుకొన్నారు. టి.రాచపల్లె గ్రామంలో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులు అర్పించారు. రాజ్యాంగ నిర్మాత జీవితం అందరికి ఆదర్శనీయమని పలువురు వక్తలు కొనియాడారు. కార్యక్రమంలో ఏఎ నాగశివారెడ్డి, ఎమ్మార్పీఎస్ నాయకులు రెడ్డి అంజులు, రెడ్డెప్ప, మాలమహానాడు నాయకులు నాగరాజ, నరసింహులు సీఐటీయూ నాయకులు రమేష్‌బాబులు పాల్గొన్నారు.

ఆదర్శప్రాయుడు అంబేడ్కర్

కలకడ : అణగారిన వర్గాల ఆశాజ్యోతి, ఆదర్శప్రాయుడు డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ అని మాలమహానాడు ఐక్యవేదిక అధ్యక్షుడు కిరణ్‌కుమార్ అన్నారు. సోమవారం స్థానిక ఆర్టీసీ బస్టాండ్ కూడలిలో అంబేడ్కర్ జయంతిని నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అంబేడ్కర్ విగ్రహ ఏర్పాటుకు, కమ్యూనిటీ భవన నిర్మాణం కోసం అందరూ సమష్టిగా కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో నటరాజ్, రెడ్డెప్ప, ఆంజనేయులు, ఓబులేశు, లోకేష్, గోపాల్, రామచంద్ర, తదితరులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ మార్గం అనుసరణీయం

కేవీపల్లె : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ మార్గం అనుసరణీయమని ప్రజా సంఘాల నాయకులు అన్నారు. అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకుని సోమవారం గర్నిమిట్ట నుంచి కేవీపల్లె వరకు అంబేడ్కర్ చిత్రపటంతో ర్యాలీ నిర్వహించారు. కేవీపల్లెలో అంబేడ్కర్ విగ్రహానికి వివిధ సంఘాల నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అంబేడ్కర్ భారతదేశానికి ఉన్నతమైన రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడని కొనియాడారు. కార్యక్రమంలో ప్రజా నాయకులు ముల్లంగి చంద్రయ్య, బీజేపీ నాయకులు పాత్తూరి శ్రీకాంత్, గుణశేఖర్, వివిధ సంఘాల నాయకులు ఆంజినేయులు, చంద్ర, పురుషోత్తం, మల్లికార్జున, సుధాకర, వెంకటేశ్వర తదితరులు పాల్గొన్నారు. అలాగే మండలంలోని కంభిరెడ్డిగారిపల్లెలో గిరిజన సంక్షేమ సంఘం నాయకులు పులి శ్రీనివాసులు, జి.వి. రమణ, రిటైర్డ్ తహశీల్దార్ బలరాం, జానం గంగిరెడ్డి ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతి ఘనంగా నిర్వహించారు.

బలహీన వర్గాల ఆశాజ్యోతి

తంబళ్లపల్లె: బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతిగా, సమసమాజ స్థాపనకు అలుపెరగని కృషి చేసిన దార్శనికుడు అంబేడ్కర్ అని ఎంఆర్‌పిఎస్ నాయకులు మల్లికార్జున, వెంకటప్ప కొనియాడారు. సోమవారం హరిత సెంటర్‌లో అంబేడ్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. అలాగే ఫోర్డు స్వచ్ఛంద సంస్థ కార్యాలయంలో సంస్థ ప్రతినిధి నరసింహులు ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతి నిర్వహించారు. దేశానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ఇంటర్‌లో 912 మార్కులు సాధించిన గిరిజన విద్యార్ధిని అనితను ఈ సందర్భంగా శాలువలతో సత్కరించారు. కార్యక్రమాల్లో నాయకులు బొజ్జప్ప,గోపిదిన్నె మల్లికార్జున, లక్ష్మన్న, కదిరప్ప, కొండయ్య ,వెంటరమణ తదితరులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ ఆశయ సాధన కోసం కృషి చేయాలి

పెద్దమండ్యం: భారత రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్ ఆశయసాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని తహసీల్దార్ సయ్యద్ అహ్మద్ అన్నారు. పెద్దమండ్యంలో బస్టాండు కూడలి వద్ద సోమవారం బాస్ ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ అంబేడ్కర్ ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. సమాజంలో కుల వివక్షత లేకుండా, అందరూ సమానులే అన్న భావంతో కలిసి మెలిసి ఉండాలన్నారు. అలాగే ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో శ్రీధర్‌రావు, ఇతర అధికారులు అంబేడ్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఆయా గ్రామ సచివాలయాలలో అంబేడ్కర్ జయంతిని పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది ఘనంగా నిర్వహించారు. పెద్దమండ్యం బస్టాండు కూడలికి సమీపంలో అంబేడ్కర్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని తహసీల్దార్ ప్రారంభించారు. కార్యక్రమంలో బాస్ రాష్ట్ర అధికార ప్రతినిధి ముత్యాల మోహన్, మండల నాయకులు నాగార్జున, గంగప్ప, రామచంద్ర, వేమయ్య, ప్రకాష్, సునీల్, గంగరాజు, అశోక్‌లు పాల్గొన్నారు.

స్ఫూర్తి ప్రదాత అంబేడ్కర్

ములకలచెరువు: ఆర్థిక అసమానతలు, అన్యాయాలకు వ్యతిరేకంగా పోరాడి, అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన స్ఫూర్తి ప్రదాత డాక్టర్ అంబేడ్కర్ అని దళిత నాయకులు అన్నారు. స్థానిక మండల కేంద్రంలో సోమవారం దళిత నాయకులు అంబేడ్కర్ జయంతిని నిర్వహించారు. డాక్టర్ అంబేడ్కర్ చిత్రపటాని పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అలాగే నాయనచెరువుపల్లె రోడ్డులో ఏర్పాటు చేసిన విగ్రహానికి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో దళిత నాయకుయలు మల్లికార్జున, సోముశేఖర్, తిరుపాల్, మంత్రాల రమణ తదితరులు పాల్గొన్నారు.

పెద్దతిప్పసముద్రంలో..

పెద్దతిప్పసముద్రం: స్థానిక బస్టాండ్‌లో సోమవారం బాస్ నాయకులు అంబేడ్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేడ్కర్ విగ్రహానికి నివాళులు అర్పించారు. దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమం చేపట్టారు. బాస్ నాయకులు కేవీ రమణ, రామచంద్ర, లక్ష్మీనారాయణ, కాట్నగల్ రమణతో పాటు అన్ని పార్టీల నాయకులు మహమూద్, సూరి, చంద్రమోహన్ రెడ్డి, శ్రీకాంత్, చిన్నా,సుబ్బిరెడ్డి, సురేష్, శంకర, కదిరప్ప, టైలర్ రమణ, గంగాద్రి, అంజి, నరసింహులు పాల్గొన్నారు.



ములకలచెరువులో అంబేడ్కర్ విగ్రహం వద్ద..



తంబళ్లపల్లె: అంబేడ్కర్ చిత్రపటానికి నివాళి

రామసముద్రంలో..

రామసముద్రం : రామసముద్రంలో సోమవారం మాలమహానాడు అధ్యక్షుడు కృష్ణప్ప ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే షాజహాన్ బాషా హాజరై అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రాజ్యాంగ సృష్టికర్త, ప్రజాస్వామ్య స్ఫూర్తిని విశ్వ వ్యాప్తం చేసిన మహోన్నత జ్ఞానశిఖరం, ప్రపంచ మేధావి అంబేడ్కర్ అన్నారు. కార్యక్రమంలో శివశంకర్, సీతారామయ్య, కృష్ణంరాజు, చిన్నుస్వామి, రాజేష్, జునైద్, శివకుమార్ రెడ్డి, పెద్దిరెడ్డి, రూపేష్ రెడ్డి, రామాంజులు, బాలాజీ, జయరాజ్, మార్కెట్ రమణ, శివారెడ్డి, లోకరాజు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో

వైఎస్సార్ సీపీ నాయకుల ఆధ్వర్యంలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు, జడ్పీటీసీ రామచంద్రారెడ్డి మాట్లాడుతూ సమానత్వం, స్వేచ్ఛ, సౌభ్రాతృత్వానికి నిలువెత్తు ప్రతీకగా అంబేడ్కర్ నిలిచారన్నారు. సామాజిక న్యాయం కోసం చేసిన పోరాటం ఆదర్శనీయమన్నారు. అనంతరం కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో భాస్కర్ గౌడ్, గెవన్న, దర్శన్, నాయకులు సర్దార్ బాషా, మస్తాన్, అంబరీష్, శివ, నాగప్ప ఇమ్రాన్, తదితరులు పాల్గొన్నారు.

నిమ్మనపల్లెలో..

నిమ్మనపల్లె: నిమ్మనపల్లి బస్టాండ్‌లో ఎమ్మెల్యే షాజహాన్ బాష, కుమారుడు జునైద్ అక్బరి, మాల మహానాడు, టీడీపీ నాయకులతో కలిసి అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. చౌకిల్లవారిపల్లిలోని అంబేడ్కర్ విగ్రహానికి ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ వత్తిదారుల యూనియన్ రాష్ట్ర కార్యదర్శి శోభ, దళిత సంఘాల నాయకులు ఎర్రయ్య, గంగులప్ప, జగదీష్, డాక్టర్ బి.ఆర్ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దళిత సంఘాల నాయకులు ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి, ఎంఎస్ఎఫ్, ఎంఈఎఫ్ నాయకుల ఆధ్వర్యంలో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఏఓ రమేష్ బాబు, రెవెన్యూ కార్యాలయంలో తహసిల్దార్ అమర్నాథ్, అంబేడ్కర్ జయంతి నిర్వహించారు.











బీజేపీ ఆధ్వర్యంలో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులు, పీలేరులో అంబేడ్కర్ విగ్రహానికి నివాళి, కేవీపల్లె : అంబేడ్కర్ చిత్రపటంతో ప్రజా సంఘాల ఊరేగింపు , గుర్రంకొండ దళితవాడలో అంబేడ్కర్ జయంతి, కలికిరి: గాంధీ కూడలిలో కేక్ కట్ చేస్తున్న నాయకులు











కలకడలో అంబేడ్కర్ చిత్రపటం వద్ద నివాళి, పెద్దమండ్యంలో నివాళి అర్పిస్తున్న నాయకులు, పెద్దతిప్పసముద్రంలో అంబేడ్కర్ జయంతి, రామసముద్రం: అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎమ్మెల్యే షాజహాన్ బాషా, నిమ్మనపల్లె : చౌకిళ్ళవారిపల్లెలో..

అగ్నిప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలి



అగ్నిప్రమాదాల నివారణ కరపత్రాల ఆవిష్కరణ



అగ్నిమాపక వారోత్సవాల్లో అధికారులు

మదనపల్లె : అగ్నిప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలని డీఎస్పీ మహేంద్ర అన్నారు. సోమవారం స్థానిక అగ్నిమాపకశాఖ కార్యాలయంలో ఫైర్ ఆఫీసర్ శివప్ప ఆధ్వర్యంలో అగ్నిమాపకశాఖ వారోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఫైర్ ఇంజిన్ వాహనాన్ని ప్రత్యేకంగా పూలతో అలంకరించారు. వారోత్సవాల్లో భాగంగా మొదటిరోజైన సోమవారం డీఎస్పీ మహేంద్ర చేతుల మీదుగా కరపత్రాలను ఆవిష్కరింపజేసి, జెండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎండలు తీవ్రంగా ఉన్నందున అగ్నిప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు. ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఫైర్ ఆఫీసర్ జి.శివప్ప మాట్లాడుతూ...అగ్నిమాపకశాఖ వారోత్సవాల్లో భాగంగా ఏప్రిల్ 14 నుంచి 20వ తేదీవరకు ప్రతిరోజు పలు పద్ధతుల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. గృహాల్లో విద్యుత్ ప్రమాదాల నివారణ కోసం ఎఫ్ఆర్ఎల్ఎస్ కేబుల్స్ వాడాలని, ఎంసీబీలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. ప్రతి సంవత్సరం ఒకసారి ఆథరైజ్డ్ ఎలక్ట్రిషియన్‌తో చెక్ చేయించుకోవాలన్నారు. బహుళ అంతస్తు భవనాల్లో బ్రీతింగ్ బాల్కనీ ఏర్పాటు చేసుకోవాలన్నారు. అనంతరం విద్యార్థులకు మదనపల్లె ఫైర్ స్టేషన్‌లో అగ్నిప్రమాద నివారణ పరికరాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అగ్నిమాపక వారోత్సవాలు ప్రారంభం

ములకలచెరువు: అగ్ని ప్రమాదాల నివారణపై ప్రజలకు అవగాహన కల్పించడం కోసం అగ్నిమాపక వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఫైర్ అధికారి నరసింహులు సోమవారం తెలిపారు. స్థానిక ఫైర్ కార్యాలయం వద్ద వారోత్సవాల్లో భాగంగా ఫైర్ విన్యాసాలు చేశారు. అనంతరం ఫైర్ అధికారి మాట్లాడుతూ ఈ నెల 20వ తేదీ వరకు వారోత్సవాలను నిర్వహించి ప్రజలకు అగ్ని ప్రమాదాలు నివారించేందుకు జాగ్రత్తలు, సూచనలు తెలియచేస్తామన్నారు.

కమనీయం.. శ్రీనారసింహుడి కల్యాణం

గుర్రంకొండ: మండలంలోని తరిగొండ గ్రామంలో వెలసిన శ్రీలక్ష్మీ నరసింహస్వామి కల్యాణోత్సవం కనుల పండుగగా నిర్వహించారు. సోమవారం స్వాతి నక్షత్రంతో పాటు స్వామివారి జన్మదినం కావడంతో టీటీడీ ఆధ్వర్యంలో కల్యాణోత్సవం రంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయంలో చలువపందిళ్లు, పచ్చని తోరణాలతో పెళ్లివేదికను అలంకరించారు. ముందుగా మూలవర్లకు అభిషేకాలు, అర్చనలు, ప్రత్యేక పూజలు చేశారు. వేకువజాముననే స్వామివారికి క్షీరాభిషేకం నిర్వహించారు. ముత్యాల తంబ్రాలతో స్వామివారి పెళ్లివేడుక నిర్వహించారు. వేదపండితుల మంత్రోచ్ఛారణల మధ్య మేళతాళాలతో శాస్త్రోక్తంగా మాంగల్యధారణ కావించారు. కల్యాణోత్సవం సందర్భంగా స్వామివారి ఎదుట యజ్ఞహోమాలు నిర్వహించారు. రూ.300 చెల్లించి కల్యాణోత్సవంలో పాల్గొన్న దంపతులకు టీటీడీ వారు పట్టువస్త్రాలు, కంకణాలు, స్వామివారి ప్రసాదాలు అందజేశారు. పెద్ద ఎత్తున భక్తులు కల్యాణోత్సవంలో పాల్గొని స్వామివారిని సేవించుకొన్నారు. కార్యక్రమంలో, ఆలయఅర్చకులు గోపాలాబట్టర్, కృష్ణరాజ బట్టార్, అనిల్‌స్వామి, గోకుల్‌స్వాములు పాల్గొన్నారు.

ఆదర్శ పంచాయతీకిగా తీర్చిదిద్దుదాం

పీలేరురూరల్ : పీలేరు మేజర్ గ్రామ పంచాయతీని ఆదర్శ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దుదామని సర్పంచ్ డాక్టర్ హబీబ్‌బాషా అన్నారు. సోమవారం స్తానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో అంబేడ్కర్ 134వ జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్ర పటానికి పూల మాలలతో నివాళులర్పించారు. అనంతరం నిర్వహించిన గ్రామ సభలో ఆయన మాట్లాడుతూ పీలేరు గ్రామ పంచాయతీలో 65 వేల జనాభా ఉన్నారన్నారు. 42 వేల ఓటర్లు ఉన్నారని, అందరం సమిష్టిగా పని చేసి ప్రజలకు మేరుగైన సేవలందించి పంచాయతీని అభివృద్ధి పథంలో నడిపిద్దామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఈవో పీఆర్‌డీ లతీఫ్‌ఖాన్, శానిటరీ ఇన్స్‌పెక్టర్ నౌషాద్, వార్డుమెంబర్లు మల్లికార్జునరెడ్డి, నాగభూషణం, కాలేషా, సచిన్, అబీద్ తదితరులు పాల్గొన్నారు.